# Social Model Paper -1

**Time: 2 Hours 45 min.** **Marks: 40**


---

## పార్ట్ – ఎ

### విభాగం-1

సూచన: అన్ని ప్రశ్నలకు 1-2 వాక్యాల్లో సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. 7 × 1 = 7

1. భారతదేశ పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.



భారతదేశం–ఉత్తర దక్షిణ, తూర్పు–పడమరల విస్తీర్ణం, ప్రామాణిక రేఖాంశం

ఎ) భారతదేశ ఉనికిని తెలపండి.

బి) ఎన్ని డిగ్రీల తూర్పు రేఖాంశాన్ని భారత కాల ప్రామాణిక రేఖాంశంగా గుర్తిస్తున్నారు.

2. ద్వీపకల్ప నదులు అంటే ఏవి? వాటి ప్రత్యేకత ఏమిటి?

3. లింగ నిష్పత్తి అంటే ఏమిటి? లింగనిష్పత్తి సమానంగా ఉండాలంటే మీ దృష్టిలో ఏం చేయాలో రెండు వాక్యాల్లో రాయండి.

4. రైతుల స్థిర పెట్టుబడి అంటే ఏమిటి?

5. సుస్థిర అభివృద్ధి అంటే ఏమిటో ఒక ఉదాహరణతో తెలపండి.

6. ప్రపంచీకరణకు, సమాచార సాంకేతిక పరిజ్ఞానానికి మధ్య సంబంధం ఏమిటి?

7. ఆహార భద్రతను సాధించాలంటే ఏం చేయాలి?

## విభాగం-2

సూచన: అన్ని ప్రశ్నలకు 4-5 వాక్యాల్లో సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. $6 \times 2 = 12$

8. హిమాలయ పర్వతాలు భారతీయ వ్యవసాయాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో తెలపండి.

9. పట్టికను పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

జనగణన-2011 ప్రకారం వివిధ పనులు చేసేవారి వివరాలు

| పనిచేసేవారు | పనిచేసే వారి శాతం |
|---|---|
| రైతులు | 25 |
| వ్యవసాయకూలీలు | 30 |
| పరిశ్రమలలో పనిచేసే కార్మికులు | 04 |
| ఇతర పనులు చేసేవారు | 41 |


ఎ) ఇతర పనులు చేసేవారి శాతం అధికంగా ఉండటానికి కారణాలు ఏంటి?

బి) గృహ సంబంధ పరిశ్రమలు అని వేటిని అంటారు? వ్యవసాయ కూలీలను అటువైపు మళ్లించాలంటే ప్రభుత్వం ఏం చేయాలి?

10. కన్యాకుమారిలోని శీతోష్ణస్థితి ఢిల్లీ శీతోష్ణస్థితి కంటే భిన్నంగా ఉండటానికి కారణాలు ఏమిటి?

11. అభివృద్ధికి సరైన ప్రామాణికం ఏమిటి? వివిధ అభివృద్ధి లక్ష్యాలను తెలపండి.

12. కింది గ్రాఫ్‌ను అవగాహన చేసుకొని భారతదేశంలోని ఆదాయ అంతరాల గురించి క్లుప్తంగా రాయండి.




భారతదేశంలో వార్షిక ఆదాయం ఆధారంగా కుటుంబాల పంపిణీ (లక్షలలో) (2010 సర్వే)

13. వలసలు అంటే ఏమిటి? అంతర్గత, అంతర్జాతీయ వలసల ప్రభావాల మధ్య తేడాలు ఏమిటి?

www.sakshieducation.com

## విభాగం – 3

సూచన: ప్రతి ప్రశ్న నుంచి ఒకదాన్ని ఎన్నుకొని 8–10 వాక్యాల్లో సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

4 × 4 = 16

14. కింది పేరాగ్రాఫ్‌ను చదవండి.

‘నీళ్లు అనేవి ప్రవహించే ఉమ్మడి వనరుగా గుర్తించే చట్టాలు, నియమాలు అవసరం. తాగు నీళ్లకు మొదటి స్థానం ఇవ్వడంతోపాటు పొందడం అనేది మానవ హక్కు కూడా. భూగర్భ జలాల వినియోగంపై పంచాయతీరాజ్ సంస్థలకు నియంత్రణ ఉండాలి.’


పై అభిప్రాయాలను ఏ విధంగా ఆచరణ సాధ్యం చేయాలో సూచనలిస్తూ వ్యాఖ్యానించండి.

(లేదా)

కింది పేరాగ్రాఫ్‌ను చదివి వ్యాఖ్యానించండి.

‘పట్టణీకరణ పెరుగుతున్నప్పటికీ అందుకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించబడటం లేదు. రోడ్లు, మురుగు నీటిపారుదల, విద్యుత్తు, నీళ్లు, ఇతర ప్రజా సదుపాయాల అవసరం ఉంది. పట్టణ మౌలిక సదుపాయాలను ప్రత్యేకించి రోడ్డు రవాణాను మెరుగు పరచడంలో ప్రభుత్వం జోక్యం కొంచెం ఫలితాలను సాధిస్తుంది. అయితే విద్యుత్తు, నీళ్లు, వైద్య సదుపాయాలు చాలినంతగా లేవు. పట్టణాలు, నగరాల్లో పేద ప్రజల పరిస్థితి ఈ విషయంలో మరీ దారుణంగా ఉంది.’

15. ఈ గ్రాఫ్‌ను పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.




ఎ) స్థూల దేశీయోత్పత్తిని ఏ విధంగా అంచనా వేయవచ్చు?


బి) 1972–73, 2011–12 సంవత్సరాల మధ్య స్థూల దేశీయోత్పత్తి ఎన్నిరెట్లు పెరిగింది?

సి) 1972–73, 2011–12 సంవత్సరాల మధ్య ఏ రంగంలో స్థూల దేశీయోత్పత్తి అధికంగా పెరిగింది?

www.sakshieducation.com

డి) ఇతర రంగాలతో పోల్చుకుంటే వ్యవసాయ రంగంలో స్థూల దేశీయోత్పత్తిలో పెరుగుదల తక్కువగా ఉంది. ఏం కారణాలుంటాయి? (లేదా)

ఈ రేఖా చిత్ర పటాన్ని పరిశీలించి కింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.




ఎ) పై రేఖాచిత్రం దేని గురించి తెలుపుతుంది?

బి) భారతదేశంలోని గ్రామీణ వ్యక్తి సగటున ప్రతి రోజు ఎన్ని కేలరీల శక్తినిచ్చే ఆహారం తీసుకుంటున్నాడు? (పై రేఖా చిత్రం ఆధారంగా)

సి) నిపుణుల సూచనల ప్రకారం గ్రామీణ ప్రాంత వ్యక్తి ప్రతి రోజు ఎన్ని కేలరీల శక్తినిచ్చే ఆహారం తీసుకోవాలి?

డి) గ్రామీణ ప్రాంతాల్లోని అత్యంత పేద ప్రజలు తక్కువ కేలరీలు వినియోగించడానికి ముఖ్యమైన కారణాలేమిటి అని నీవు అనుకుంటున్నావు?

16. భూగోళం వేడెక్కడం వల్ల శీతోష్ణస్థితిలో ఏ విధమైన మార్పులు జరుగుతాయి? 'మానవ జనిత కారణాల వల్లనే భూమి వేడెక్కుతుంది' దీన్ని నీవు ఏకీభవిస్తావా? ఎలా?

(లేదా)

దేశాల మధ్య ఉత్పత్తిని ప్రపంచీకరణ ఏ విధంగా అనుసంధానం చేస్తోంది? మార్కెట్‌లో పోటీ వల్ల స్వదేశీ ఉత్పత్తుల మనుగడ ఏ విధంగా ఉంటుందో మీ అభిప్రాయాన్ని తెలపండి.

17. భారతదేశ పటంలో కింది వాటిని గుర్తించండి.

ఎ) మలబార్ తీరం    బి) పూర్వాంచల్ పర్వతాలు

సి) ఎవరెస్ట్ శిఖరం    డి) మధ్యప్రదేశ్ రాజధాని

(లేదా)

ఎ) అన్నామలై కొండలు    బి) మెక్‌మోహన్ రేఖ    సి) గోదావరి నది ప్రవాహమార్గం    డి) ముంబై

## పార్ట్ – బి

సూచన: కింది వాటికి సరైన సమాధానాన్ని గుర్తించి వాటిని సూచించే ఆంగ్ల అక్షరాన్ని (A/B/C/D) జవాబు పత్రంలో రాయండి. ప్రతి ప్రశ్నకు బీ మార్కు. 10 × ½ = 5

18. తెలంగాణ ఏయే ఉత్తర అక్షాంశాల మధ్య విస్తరించి ఉంది. ( )

A) 15°55' - 19°55' B) 12°05' - 16°75' C) 77°22' - 97°25' D) 76°35' - 88°22'

19. కింది వాటిలో అగ్నిపర్వతాల వల్ల ఏర్పడిన దీవులు ఏవి? ( )

A) లక్షదీవులు B) మాల్దీవులు C) నికోబార్ దీవులు D) బారెన్ దీవులు

20. కింది వాటిలో శీతోష్ణస్థితిని ప్రభావితం చేయని అంశం ఏది? ( )

A) భూమధ్యరేఖ నుంచి దూరం B) భూ అంతర్భాగంలోని ఖనిజ నిల్వలు

C) భౌగోళిక స్వరూపం D) వాతావరణంలో ఉపరితల గాలి ప్రసరణ

21. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది? ( )

A) ఢిల్లీ B) ఆగ్రా C) కోల్‌కతా D) పైవన్నీ

22. భారతదేశ ప్రస్తుత ఫెర్టిలిటీ శాతం ఎంత? ( )

A) 3.1 B) 1.9 C) 2.7 D) 4.3

23. మెట్రోపాలిటన్ నగరాలు అంటే ...? ( )

A) 10 లక్షల జనాభా దాటిన నగరాలు B) కోటి జనాభా దాటిన నగరాలు

C) లక్ష- పది లక్షల మధ్య జనాభా ఉన్న నగరాలు D) 50 లక్షలకు మించి జనాభా ఉన్న నగరాలు

24. SEZ అంటే ఏమిటి? ( )

A) స్పెసిఫిక్ ఎకనామిక్ జోన్ B) స్పెషల్ ఎకనామిక్ జోన్

C) సెక్యూర్డ్ ఎకనామిక్ జోన్ D) సోషల్ ఎకనామిక్ జోన్

25. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో ఎన్ని కోట్ల మంది పనిచేస్తున్నారు? ( )

A) 58 కోట్లు B) 62 కోట్లు C) 51 కోట్లు D) 46 కోట్లు



sakshieducation.com

26. MGNREGA అంటే? ( )

A) మహాత్మాగాంధీ గ్రామీణ రుణ పథకం

B) మహాత్మాగాంధీ జాతీయ వ్యవసాయ పునర్నిర్మాణ పథకం

C) మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

D) మహాత్మాగాంధీ గ్రామీణ వ్యవసాయ రుణ హామీ పథకం

27. సైలెంట్ స్ప్రింగ్ (నిశ్శబ్ద వసంతం) అనే పుస్తకాన్ని రాసిన వారెవరు? ( )

A) మిషెల్ విల్సన్ B) రాచెల్ కార్సన్ C) హేలేనా నార్బెర్గ్ D) క్రిస్టినా హోర్జ్

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 18) A | 19) D | 20) B | 21) D | 22) C |
| 23) A | 24) B | 25) D | 26) C | 27) B |

sakshieducation.com